క్లుప్తంగా

సీఎం జగన్‌ను కలిసిన డీసీసీబీ చైర్మన్



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నెల్లూరులోని చింతారెడ్డిపాళెం విడిది కేంద్రంలో శుక్రవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి కలిశారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని వివరించారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను మూడోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కృషి చేస్తున్నట్టు సీఎంకు చెప్పారు.

రాగి అంబలి, మజ్జిగ పంపిణీ



వాకాడు: మండల నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అశోక స్తంభం కూడలిలో చల్లటి రాగి అంబలి, మజ్జిగ చలివేంద్రం నిర్వహించారు. వేసవితోపాటు తూర్పుకనుపూరు ముత్యాలమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఉన్న భక్తుల దాహార్తిని తీర్చేందుకు చల్లటి రాగి అంబలి, మజ్జిగ పంపిణీ చేసినట్టు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు తెలిపారు. సంఘం అధ్యక్షుడు నెలమల్లి సురేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

కోట: విద్యానగర్ ప్రకాశం కాలనీలో అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న మునిరత్నంను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. అతని నుంచి 50 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నాగబాబు తెలిపారు.

మహిళ ఆత్మహత్య

చిల్లకూరు : జాతరకు వెళ్లేందుకు భర్త నిరాకరించడంతో మనస్తాపం చెందిన మహిళ గురువారం రాత్రి విషపు గుళికలు తిని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం మేరకు.. పారిచెర్లవారిపాళెం గ్రామం గిరిజన కాలనీలో యాటగిరి పోలయ్య, రావమ్మ దంపతులు నివాసం ఉంటున్నారు. తూర్పుకనుపూరులో జరిగే ముత్యాలమ్మ జాతరకు పోదామని రావమ్మ భర్తను కోరింది. అందుకు అతను నిరాకరించాడు. దీంతో మనస్తాపం చెందిన ఆమె తన భర్త బయటకు వెళ్లగానే ఇంటిలో ఉన్న విషపు గుళికలు తినింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను చుట్టుపక్కల వారు 108 ద్వారా గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

వాహనాల తనిఖీ

సైదాపురం: ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ కోరారు. ఆయన శుక్రవారం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో కలిసి సైదాపురంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రూ.50 వేలకు మించి నగదు తరలిస్తే తగిన రసీదులు ఉండాలన్నారు. లేకుంటే నగదును సీజ్ చేస్తామని పేర్కొన్నారు. అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నృసింహుని సేవలో నెల్లూరు కలెక్టర్

రాపూరు: మండలంలోని పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, ఆంజనేయస్వామిని శుక్రవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి మూడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

వైద్య సిబ్బందిపై ఆగ్రహం

దొరవారిసత్రం : స్థానిక పీహెచ్‌సీని శుక్రవారం జిల్లా నిఘా విభాగం అధికారిణి డాక్టర్ తేజేశ్వరి తనిఖీ చేశారు. స్టాఫ్‌నర్స్, అటెండర్ తప్ప ఎవరూ లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సెలవు లేకున్నా వైద్యులు, సూపర్‌వైజర్, ఏఎన్‌ఎం ఎందుకురాలేదని ప్రశ్నించారు. సమాచారం లేకుండా విధులకు గైర్హాజర్ కావడంపై మండిపడ్డారు. రికార్డులు పరిశీలించారు.

ఒకరికి తీవ్ర గాయాలు

చిల్లకూరు : తూర్పుకనుపూరులో శుక్రవారం ముత్యాలమ్మ జాతరలో అమ్మవారిని దర్శించుకునేందుకు వెళ్లే క్యూ వద్ద ఏర్పడిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తన కుటుంబ సభ్యులను అమ్మవారి దర్శనానికి తీసుకువెళుతుండగా క్యూ వద్ద కోటకు చెందిన వారితో వాగ్వాదం జరిగింది. కొంతమంది అక్కడికి చేరుకుని వారికి సర్దిచెప్పారు. కోటకు చెందిన వ్యక్తిపై దాడి చేసినట్లు తెలుసుకున్న కొంత మంది అమ్మవారి ఆలయం వద్దకు వచ్చి తూర్పుకనుపూరుకు చెందిన శివకుమార్‌పై దాడికి దిగారు. తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం చెన్నైకి తీసుకెళ్లారు.

వైఎస్సార్ సీపీ గెలుపే ధ్యేయం కావాలి

- గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్
- పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం
- పార్టీ విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ



నాయకులతో మాట్లాడుతున్న మేరిగ మురళీధర్

చిట్టమూరు(చిల్లకూరు): ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్తా, అభిమానులు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ కోరారు. ఆయన శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి చిట్టమూరు మండలంలోని పెళ్లకూరు, గనుపాటిపాళెం, గునపాడు, ఉప్పలమర్తి, ఎల్లసిరి, అరవపాళెం, తాడేమేడు, ఆరూరు, చిల్లమూరు, మొలకలపూడి, నార్సువత్తూరు, చిట్టమూరు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచారంపై సుదీర్ఘంగా చర్చించారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి సీఎంగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని వివరించాలన్నారు. గతంలో చంద్రబాబు చేసిన మోసాన్ని తెలియజేయాలని, ఇప్పుడు మళ్లీ మోసం చేయడానికి వస్తున్న విషయాన్ని తెలియజేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అంతకు ముందు గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిప్పల వెంకటయ్య, వైస్ ఎంపీపీ బద్దిగాని వెంకటరమణయ్య, కామిరెడ్డి కస్తూరిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజీవ్‌రామిరెడ్డి, రఘునాథరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కార్తీక్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, చెన్నారెడ్డి బాబురెడ్డి, కోదండరామిరెడ్డి, అశ్విన్‌రెడ్డి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల కోసం జగనన్నను ఆదరించండి



10వ వార్డులో ప్రచారం చేస్తున్న డాక్టర్ రేవంత్ చక్రవర్తి

గూడూరు రూరల్ : సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే ఎన్నికల్లో మరోసారి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి కోరారు. ఆయన శుక్రవారం సాయంత్రం గూడూరులోని 10వ వార్డులో ఉన్న గమళ్లపాళెం, కటకరాజావీధి, సుందర్ మహల్ రోడ్డు ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ జగనన్న ఆశయానికి అనుగుణంగా పనిచేస్తేన్న ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ కృష్ణప్రసాద్‌రెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, అన్నం మురళి, కృష్ణ, సాయి, వాయుగండ్ల నాగరాజు, పడియాల శ్రీహరి, కాంద్ర నారాయణరెడ్డి, అల్తాఫ్, గోపీయాదవ్, బాబు, వార్డు ఇన్‌చార్జ్‌లు హర్ష, ప్రశాంత్‌రెడ్డి, బలరాంనాయుడు, పూర్ణచంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ విజయవంతంపై కృతజ్ఞతలు



సీఎం సభను విజయవంతానికి కృషి చేసిన ఎమ్మెల్యే సంజీవయ్యను సన్మానిస్తున్న నాయకులు

– ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట టౌన్: సీఎం జగనన్న సూళ్లూరుపేట నియోజవర్గంలో చేపట్టిన బస్సు యాత్ర, మేమంతా సిద్ధం సభ విజయంతమైందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పెళ్లకూరు నుంచి మొదలైన సీఎం బస్సు యాత్రకు ప్రతి చోటా ప్రజలు బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు. నాయుడుపేట పట్టణ సమీపంలో నిర్వహించిన బహిరంగ సభకు లక్షలాది మంది తరలివచ్చారని తెలిపారు. ఇందు కు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం జగనన్నను చూడాలన్న కోరికతో ఎండను సైతం లెక్కచేయకుండా మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చారని గుర్తు చేశారు. పచ్చ పత్రికలు పనికట్టుకుని సీఎం రాకముందే ఫొటోలు తీసి సభకు జనాలు రాలేదని రాయడం వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. నాయుడుపేటలో కొద్ది రోజుల క్రితం చంద్రబాబు నిర్వహించిన సభకు మూడు వేల మంది కూడా హాజరుకాలేదన్నారు. దీన్నిబట్టి ప్రజల అభిమానం ఎవరు చూరగొన్నారో అర్థం అవుతుందన్నారు. అనంతరం నాయకులు ఎమ్మెల్యే సంజీవయ్యను ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, కలికి మాధవరెడ్డి, కటకం జయరామయ్య, కిషోర్ యాదవ్, ఎన్‌సీఆర్, పీ రాజేష్, చదలవాడ కుమార్, చంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శుక్రవారం రాత్రి పట్టణానికి చెందిన వ్యాపారవేత్త మదిరి జలంధర్‌ను పరామర్శించారు. ఆయన గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స చేసుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి, కౌన్సిలర్ పీ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





సీఎంకు కలిసిన రాజేష్, చంద్రశేఖర్ రెడ్డి

సీఎం జగన్‌ను కలిసిన నేతలు

నాయుడుపేటకు చెందిన వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోట్లాపూడి రాజేష్, యువత నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని సీఎం వైఎస్.జగన్‌కు గురువారం మేమంతా సిద్ధం సభలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరిచయం చేశారు. పార్టీ విజయానికి కృషి చేయాలని వారికి సీఎం సూచించారు.

నేదురుమల్లిని ఆశీర్వదించండి



కొత్తనాళ్లపాడులో ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి రాజ్యలక్ష్మి

డక్కిలి: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కోరారు. ఆమె శుక్రవారం పాలనాలపాడు, కొత్తనాళ్లపాడు, నక్కల కాలనీ, దళితవాడల్లో ప్రచారం చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్ చేసిన మేలును గుర్తుంచుకుని వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, జి.శ్రీనివాసులునాయుడు, అరుణాచలం, రవీంద్రారెడ్డి, నారాయణరెడ్డి, వేణుగోపాల్, పెంచలరెడ్డి, శ్రీహరిరెడ్డి, జయరామిరెడ్డి, బండి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

రంజాన్ తోఫా అందజేత

గూడూరు రూరల్ : రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 60 మంది నిరుపేద ముస్లింలకు శుక్రవారం ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందజేశారు. వాటిని లలితా బ్రాండ్ వెంకటేశ్వర్లు, నారాయణ ఇచ్చారు. రంజాన్ మాసంలో పేద ముస్లింలకు సేవ చేయాలనే ఉద్దేశంతో దాతల సహకారంతో రంజాన్ తోఫాను అందజేసినట్లు సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ తెలిపారు. సెక్రటరి జి.చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, ఇబ్రహీం, రషీద్, రసూల్, పీడీ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఫ్యానుతో చల్లటి పాలన



నూకనపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

కలువాయి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్ సీపీని మరోసారి గెలిపించాలని, ఫ్యానుతో చల్లని పాలన అందుతుందని ఆ పార్టీ నాయకులు కోరారు. వారు శుక్రవారం జెడ్పీటీసీ అనీల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కలువాయి మండలం నూకనపల్లిలో ఇంటింటా ప్రచారం చేశారు. చేసిన మంచిని గుర్తుంచుకుని ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ వద్దిబోయిన ప్రభావతి, సర్పంచ్ సుంకు మౌనిక, నాయకులు సుంకు వెంకటకృష్ణయ్య, చెంచురెడ్డి పాల్గొన్నారు.

భూమిని స్వాధీనం చేసుకోండి

పెళ్లకూరు: మండలంలోని తాళ్వాయిపాడులో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని లేఅవుట్లు వేసిన రియల్టర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ప్రసాద్‌రావు ఆర్‌ఐ సంతోషిణిబాయిని ఆదేశించారు. తాళ్వాయిపాడులో స్వర్ణముఖినది సమీపాన కొందరు రియల్టర్లు ల్యాండ్ కన్వర్షన్ చేయకుండా, అనుమతి లేకుండా లేఅవుట్లు వేశారని తెలిపారు. వాటి సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని రోడ్లు వేస్తున్నట్టు తెలిపారు. ఆ భూములను స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి కేసులు నమోదు చేస్తామన్నారు.

జగనన్న గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



జేసీఎస్ కన్వీనర్లతో చేవూరు విజయమోహన్‌రెడ్డి

గూడూరు రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ, సీఎం జగనన్న గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ చేవూరు విజయమోహన్‌రెడ్డి కోరారు. ఆయన శుక్రవారం గూడూరులోని సనత్ నగర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో మండలాల జేసీఎస్ కోఆర్డినేటర్లతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, అమలుచేసిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ వెళ్లి వివరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా చూడాలన్నారు. అనంతరం బూత్ కమిటీ నిర్వహణ, పోల్ మేనేజ్‌మెంట్, ఓటర్ల జాబితాల పరిశీలనపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా జేసీఎస్ కన్వీనర్ యల్లంటి సనత్‌కుమార్, మండల జేసీఎస్ కన్వీనర్లు రాఘవరెడ్డి, శ్రీహరి, మొబీన్‌బాషా, రాజశేఖర్, సుధాకర్‌నాయుడు, మనోజ్‌రెడ్డి, కాంద్ర నారాయణరెడ్డి, వాయుగుండ్ల నాగరాజు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వాన్ని ఆదరించండి



గరిమెనపెంటలో ప్రచారం చేస్తున్న నాయకులు

రాపూరు : పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని ఆ పార్టీ మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణరెడ్డి కోరారు. వారు శుక్రవారం మండలంలోని గరిమెనపెంట గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేసినట్టు గుర్తు చేశారు. జగనన్న పరిపాలనలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినట్టు వివరించారు. చేసిన మంచిని గుర్తించి వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ బుజ్జిరెడ్డి, నాయకులు పెంచలస్వామి, కొండయ్య, వరబాబు, సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, నాగరాజు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 7.996 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో శుక్రవారం నాటికి 7.996 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 250 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రామ్‌కుమార్‌రెడ్డిని గెలుపించుకుందాం



బంగారుపేటలో ప్రచారం చేస్తున్న నేతలు

వెంకటగిరి రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలుపించుకుందామని ఆ పార్టీ నేతలు తోట గణేష్‌రెడ్డి, తంగాపేచీరాజ్ కోరారు. వారు శుక్రవారం వెంకటగిరి మున్సిపాలిటీలోని 1వ వార్డు బంగారుపేటలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో శ్రావ్యారెడ్డి, జీవన్‌రెడ్డి, సాత్విక్‌రెడ్డి, నాగరాజు, రమణయ్య, రమణారెడ్డి, మస్తాన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సుజీవనమ్మకు డాక్టరేట్



డక్కిలి: మండలంలోని అల్తూరుపాడుకు చెందిన కాసరం సుజీవనమ్మ కు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి దామ్లానాయక్ తెలిపారు. ఆమె హోమ్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ కె.అనురాధ పర్యవేక్షణలో క్వాలిటీ ఆఫ్ ఈసీఈ ప్రోగ్రామ్స్ ఇన్ డిఫరెంట్ సెక్టార్స్ ఇన్ రిలేషన్ టూ ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేటర్స్ కాన్పిటెన్స్ ఇన్ బెంగుళూరు అండ్ మైసూర్ అనే అంశంపై పరిశోధన చేశారు. ఆమెను పలువురు అభినందించారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ నేతలు

వెంకటగిరి రూరల్ : పేదల కోసం సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగనన్నను ఆదరించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం కె.ఉప్పరపల్లి, యాతలూరు పంచాయతీల్లో ప్రచా రం చేశారు. ఈ సందర్భంగా కె.ఉప్పరపల్లికి చెందిన టీడీపీ నేతలు భాస్కర్‌రెడ్డి, విశ్వనాథం, శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కాల్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ అధ్యక్షుడు నాగయ్య, సంపూర్ణ, రాజారెడ్డి, తిరుపాల్‌రెడ్డి, సాయిరాంరెడ్డి, హరిరెడ్డి, పాపిరెడ్డి, సుబ్బరాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్



నాయుడుపేట టౌన్ : బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేట టౌన్ : దేశానికి విశేష సేవలు అందించిన బాబూ జగ్జీవన్‌రామ్ ఆదర్శనీయుడని, మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో అంబేడ్కర్ విగ్రహానికి సమీపంలోనే బాబూ జగ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం పట్టణ అధ్యక్షులు పాలేటి నాగార్జున, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, ఓజిలి మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్‌రెడ్డి, దార రవి, చెవూరు చెంగయ్య, తన్నమాల రమణయ్య, రాయపు సరిత, సిద్ధలింగం రాజేష్, పోట్లాపాటి రాజేష్, చదలవాడ కుమార్ పాల్గొన్నారు.

డక్కిలిలో..

డక్కిలి: దేశంలో సామాజిక న్యాయం నెలకొల్పడంలో మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ పాత్ర కీలకమని ఎంపీడీవో లీలామాధవి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర్లు, సీనియర్, జూనియర్ సహాయకులు సిరాజుద్దీన్ ఖాద్రి, శరణ్ పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రావుకు తహసీల్దార్ నాంచారయ్య నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మోహన్, సిబ్బంది ప్రసన్న, దిలీప్‌కుమార్, రవి, వీఆర్వోలు కస్తూరయ్య, డిల్లెయ్య, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో అన్నపూర్ణరావు, ఐకేపీ ఏపీఎం మునిరాజయ్య తదితరులు పాల్గొన్నారు.

దొరవారిసత్రంలో..

దొరవారిసత్రం : ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి ఎంపీడీవో శివరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గూడూరు రూరల్‌లో...

గూడూరు రూరల్ : భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి శుక్రవారం గూడూరులో ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి వివిధ సంఘాలు, పార్టీల నాయకులు ఘనంగా నివాళి అర్పించారు.

సైదాపురంలో..

సైదాపురం: బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆస్పత్రి కూడలిలో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి దళిత అభివృద్ధి సేవా సంఘం నేతలు నివాళులర్పించారు.

రాపూరులో..

రాపూరు: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఎంపీడీవో కార్యాలయంలో జరుపుకున్నారు. తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో గంగయ్య ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

9వ బెటాలియన్‌లో...

వెంకటగిరి రూరల్ : మండలంలోని వల్లివేడు సమీపంలో ఉన్న 9వ బెటాలియన్‌లో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ అరుణ్ బోస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రమాదాల నివారణపై అవగాహన



మాక్‌డ్రిల్ చేస్తున్న గ్యాస్, ఫైర్ సిబ్బంది

ఓజిలి: గ్యాస్ లీకేజీ అయి ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణనష్టం సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారి శివశంకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వాకాటివారికండ్రిగ సమీపంలోని ఏజీఅండ్‌పీ గ్యాస్ పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం గ్యాస్ ప్రమాదాలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. ముందుగా పరిశ్రమలోని గ్యాస్ ట్యాంకర్‌ను వెనుక వస్తున్న డిప్పర్ ఢీకొని ప్రమాదం జరిగినప్పుడు సిబ్బంది, ఫైర్, వైద్య సిబ్బంది సహాయంతో డ్రైవర్లను కాపాడడం, గ్యాస్ లీకేజీని అరికట్టే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రీజనల్ హెడ్ గౌతమ్ ఆనంద్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ అనీల్, ఓఅండ్ ఎం మేనేజర్ దేవేందర్, సేఫ్టీ మేనేజర్ శబరి బాబు, వంశీరెడ్డి, బొందికాయల వికీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫలసరుకుల పంపిణీ



దివ్యాంగులకు ఫలసరుకులు అందజేస్తున్న ఇన్నర్‌వీల్, ఆంధ్ర మహిళా మండలి సభ్యులు

గూడూరు రూరల్ : గూడూరులోని త్యాగరాజావీధిలో ఉన్న కల్యాణ వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్‌వీల్, ఆంధ్ర మహిళా మండలి సహకారంతో 37 మంది దివ్యాంగులకు ఫలసరుకులు పంపిణీ చేశారు. వాటిని జెట్టి పవిత్ర, సురేంద్రరెడ్డి అందజేశారు. ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు విష్ణువందన మాట్లాడుతూ ప్రతినెలా దివ్యాంగులకు చేయూత అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర మహిళా మండలి అధ్యక్షురాలు జమున, స్నేహలతారెడ్డి, లక్ష్మి, అనిత, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, శ్రీనివాస ఆచారి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.